

నవభూమి

నల్లగొండ

అనుబంధం

17 అక్టోబర్,2024 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక హడావిడి షురూ

- మార్చి 29తో ముగియనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ గడువు
- ఓటరు నమోదుకు నోటిఫికేషన్ విడుదల.. నవంబర్ 6 వరకు గడువు
- గతంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలో 20,888 మంది ఓటర్లు
- ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించిన టీఎస్‌యూటీఎఫ్
- మిగిలిన సంఘాల్లో మద్దతు కోసం ఆశావహుల ప్రయత్నాలు

**నల్లగొండ-నవభూమిబ్యూరో:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి మొదలైంది. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవీ కాలం వచ్చే ఏడాది మార్చి 29న ముగినుండగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తూ గత నెల 30న నోటిపికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఈ స్థానం నుంచి టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి, నల్లగొండ వాసి అల్గుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఈసారి కూడా ఆయన పేరునే ఆ సంఘం ఖరారు చేసింది. గత ఎన్నికల్లో మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 20, 888 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పీఆర్టీయూ, ఎస్‌టీయూ, టీపీయూఎస్‌తోపాటు మిగతా సంఘాలు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా, ఆయా సంఘాల్లోని ఆశావహులు మద్దతు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 30న రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటరు నమోదుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఎన్నికల ఓటరు జాబితా రద్దు చేయడంతోపాటు.. నిబంధనల మేరకు అర్హులైన టీచర్లు (పాఠశాల విద్య, ఉన్నత విద్య) నవంబర్ 6లోగా ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. దాంతో ప్రతి ఉపాధ్యాయుడు(టీచర్లు, అధ్యాపకులు) విధిగా తమ ఓటును కొత్తగా నమోదు చేసుకోవాల్సి ఉంది.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తున్నది. వాస్తవానికి హైస్కూల్‌లో పని చేసే ఉపాధ్యాయులతోపాటు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ, పాలిటెక్నిక్, ఐఐటీల్లో అర్హులైన వారంతా ఓటు హక్కు కోసం ఎన్నికల కమిషన్ సూచించిన వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలి. మరోవైపు జిల్లా అధికారుల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మూడేంలడపాటు వరుసగా పని చేసేవారికీ అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయ సంఘాల నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై చైతన్యం చేస్తుండడంతోనూ ఓటర్ల సంఖ్య పెరిగే చాన్స్ కనిపిస్తున్నది.

**ఉపాధ్యాయ సంఘాల సన్నాహాలు**

టీఎస్ యూటీఎఫ్ ఇప్పటికే తమ అభ్యర్థిని ఖరారు చేయడంతో ఆ సం ఘం నాయకులు సన్నహక సమావేశాలు, సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేపడుతున్నారు. ఎస్టీయూతోపాటు పలు సంఘాల సభ్యత్వ నమోదు చేస్తున్నాయి. పీఆర్‌టీయూ జిల్లా, రాష్ట్ర కార్యవర్గ నియమకాలు పూర్తి చేయడంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు



పీఆర్‌టీయూ మాజీ ఎమెల్సీ పూల రవీందర్ ఈసారి పోటీ చేస్తారని వినిపిస్తుండగా, ఆ సంఘం నుంచి రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి పేరు తెరపైకి వస్తున్నది. టీపీయూఎస్ నుంచి సూర్యాపేట జిల్లాకు చెందిన సాయిరెడ్డి బరిలో ఉంటారని చెప్తున్నారు.

డిసెంబర్ 30న టీచర్స్ ఎమ్మెల్సీ తుది ఓటరు జాబితా యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతు కే జెండగే భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16: వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి డిసెంబరు 30న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆయన సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి రివిజన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు చెప్పారు. వచ్చే నవంబరు 6 వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు ప్రకటించినట్లు చెప్పారు.

నవంబరు 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించి, సవరణపై దరఖాస్తులను డిసెంబరు 9 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 25 వరకు వాటిని పరిష్కరించి, 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. భువనగిరి డివిజన్‌లో 12, చౌటుప్పల్ డివిజన్‌లో 5 పోలింగ్ కేంద్రాలతో పాటు మండలానికి ఒకటి చొప్పున మొత్తం 17 సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్‌కుమార్, రత్నపురం బలరాం పాల్గొన్నారు.



# మళ్లీ తెరుచుకున్న సాగర్ గేట్లు

**నందికొండ-నవభూమి:** నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా తొణికసలాడుతుండడతో బుధవారం డ్యామ్ క్రస్ట్ గేట్లను ఎత్తారు. సాగర్‌కు వరద పోటెత్తడంతో ఈ సీజన్‌లో మొదటిసారిగా ఆగస్టు 5న క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ప్రారంభించి సెప్టెంబర్ 19 వరకు విడుదల చేశారు. రెండు విడుతల్లో 435 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశారు.

జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు గానూ ప్రస్తుతం 590 (312.0450 టీఎంసీలు) అడుగుల మేర నీటి నిల్వ ఉండడంతో బుధవారం ఉదయం 2 క్రస్ట్ గేట్ల ద్వారా ఎన్నెస్పీ అధికారుల నీటి విడుదలను ప్రారంభించారు. 16,200తో ప్రారంభించి క్రమంగా 8 గేట్లను ఎత్తి 64,800 క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు. సాగర్ రిజర్వాయర్‌లోకి వస్తున్న ఇన్‌ఫ్లో ఆధారంగా క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను చేపడుతామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

ఎడమ కాల్వ ద్వారా 6,022 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 6,253, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28,907, వరద కాల్వ ద్వారా 400, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు, జల విద్యుత్ కేంద్రాలు, కాల్వల ద్వారా 1,08,782 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 93,707 క్యూసెక్కులు నమోదవుతున్నది.



## సీజ్ చేసిన మిల్లుల్లో మిషనరీ మాయం?

5



# అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం అందుకోవడం ఆనందకరం : డప్పు కళాకారుడు అమరవరపు





**గరిడేపల్లి–నవభూమి:**గరిడేపల్లి నేరేడుచర్ల మండల కేంద్రంలో అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడంతో అట్టి కరపత్రాన్ని మండల కేంద్రాలలో విడుదల చేయడం జరిగింది.అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అన్నారు . ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడు అరుణోదయ నాగన్న సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈ 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతున్నది ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని సతీష్ అన్నారు . ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అమరవరపు సతీష్ కొనియాడారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, హుజుర్నగర్ నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు రాపోల్ నవీన్, జీలకర్ర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, వీరబాబు, సైదులు, భాస్కర్, సారంగపాణి, సైదా, పిట్ట శ్రీను, ముస్తపా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్థికి లాప్‌టాప్ అందించిన బిఎల్ఆర్ ఫౌండేషన్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16 :**మిర్యాలగూడ పట్టణంలోని గీతామందిర్ కు చెందిన ముచ్చర్ల మనీష్ కుమార్ హైదరాబాద్ లో బీటెక్ నాలగవ సంవత్సరం చదువుతున్నారు. అతనికి ఉన్నత చదువులకోసం లాప్ టాప్ అవసరం ఉండడంతో ఆర్థిక స్థోమత లేక లాప్ టాప్ కొనలేక ఇబ్బంది పడుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్, బత్తుల ఈశ్వర గణేష్ లకు తెలియ చేశారు. విద్యార్థికి ఫౌండేషన్ నూతన లాప్ టాప్ అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గురుకులాలకు తాళం

**సూర్యాపేట–నవభూమి :**తెలంగాణ గురుకులాలు అంటేనే ఓ బ్రాండ్. దేశంలోనే ఒక ట్రెండ్‌ను క్రియేట్ చేశాయి. నాణ్యమైన చదువు, మంచి సదుపాయాలు, నైపుణ్యం గల స్టాఫ్, క్రీడలు.. తదితర అంశాల్లో ఒక అడుగు ముందు ఉండేవి. గురుకులాల్లో సీటు కావాలంటే అంతా ఆశామాషీగా ఉండేది కాదు. తల్లిదండ్రులు ఏకంగా మంత్రులు, ఎమ్మెల్యేల లెటర్ల కోసం ప్రదక్షిణలు చేసేవారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాలు సమస్యలమయంగా మారుతున్నాయి. ఫుడ్ పాయిజన్, వివిధ అనారోగ్య సమస్యలతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. కొన్ని గురుకులాల్లో పిల్లలు చనిపోయిన ఘటనలూ ఉన్నాయి.

# సీఐటీయుతోనే కార్మికుల సమస్యల పరిష్కారం

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి
- సిఐటియులో చేరిన 300 మంది కార్మికులు





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16 :**సిఐటీయుతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వివిధ రాజకీయ పార్టీల కార్మిక సంఘాలకు చెందిన 300 మంది ఎఫ్సీఐ హమాలీ కార్మికులు ఆయా కార్మిక సంఘాలకు రాజీనామా చేసి బుధవారం జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిఐటియు కార్మిక సంఘం చేరారు. ఈ సందర్భంగా వారిని సిఐటియూ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతాంగ కార్మిక పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పేద ప్రజల కార్మికుల హక్కుల సాధన కోసం అనేక రాజీలేని పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని ఆ చట్టాల ద్వారా కార్మిక సంఘాలు నిర్వీరమవుతాయని, కనీసం సంక్షేమ పథకాలు అందవని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాలు రద్దయ్యేంతవరకు కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులు సొసైటీగా ఏర్పడి సంఘంలో సభ్యత్వాలు తీసుకొని ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం అధికారులపై ఉద్యమాల ద్వారా ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్మికులు కలిసికట్టుగా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని నిరంతరం తాను అందుబాటులో ఉండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రవినాయక్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, హమాలి కార్మికులు లాలునాయక్, బిక్షనాయక్, మౌలా, చిన్న, రామారావు, విజయ్, బాలాజీ, చిన్న, బాల, కృష్ణ, చందర్, చత్రు, విల్లు, దిప్లా,శంకర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల తొలగించిన

# టిఆర్ ఫౌండేషన్

- మూత్ర శాలలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు






**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 16 :**టిఆర్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృత%శీ% చేసి పేద విద్యార్థులకు అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు.పురపాలక కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమస్యను గుర్తించి టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ ఆధ్వర్యంలో సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు తో మరుగుదొడ్ల పునర్నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఫౌండేషన్ చైర్మన్ రమేష్ తో కలిసి మరుగుదొడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టి ఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యంలో విద్యార్థుల సమస్యలు తెలుసుకుని తమ చదువుకున్న పాఠశాల కోసం ఎలాంటి సేవలు అందించడం అభినందన విషయం ఆయన అన్నారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ 300 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో ఒకే మరుగుదొడ్డి ఉందని తెలుసుకొని వీరి సమస్యను తొలగించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన అన్నారు టి ఆర్ ఫౌండేషన్ తరపున పేద విద్యార్థుల చదువుతో కోసం తమవంతుగా మరిన్ని సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాములు, ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయుడు సిరికొండ నరసింహారావు, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవకుమార్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మెరుగు శశికళ, సీనియర్ నాయకురాలు ఇబ్రహీంపట్నం అంజమ్మ, నాయకులు టిఆర్ఎస్ యువసేన అధ్యక్షుడు ఒలం దాస్ ప్రవీణ్ కుమార్, చేనేత కార్మిక చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్ ,కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కొండమడుగు ఎల్ల స్వామి, నాయకులు వంగూరి పాండు, కుడికాల బాల నరసింహ,గుండు ఉప్పలయ్య, కట్కూరిపాండురంగం, తాటి నరసింహ, పా లాది యాదగిరి ,తడక వెంకటేశం , మందుల యాదగిరి,వల్లందాస్ నవీన్ కుమార్, తంగళ్ళ మల్లేష్, జింకల జై సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి గురై కూలీ మృతి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16 :** మిర్యాలగూడ మండలం ఎర్రావులపాడు గ్రామంలో బుధవారం ఉదయం పదిగంటల సమయంలో పరిక గోపయ్య(47) విద్యుతాఘాతానికి గురై మరణించాడు. కూలి పని గోపయ్యను ఎర్రావులపాడు గ్రామానికి చెందిన నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలంలో విద్యుత్ మోటరు పనిచేయడం లేదని తీసుకు వెళ్లడం వలన



ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజులు వేసే క్రమంలో గోపయ్య విద్యుతాఘాతానికి గురి కావడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించినాడని తెలిపారు. మృతుని భార్య పరికె రఘునాథ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ పి.లోకేష్ కుమార్ తెలిపారు.మృతునికి ఒక కొడుకు సాకేత్, కుమార్తె స్వరూప కలరన్నారు. మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.



# కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే సహించం

## ఎన్ఎస్ యుఐ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16** :దామరచర్ల మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అనుచరులు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ పై రాళ్ళ దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను బుధవారం పరామర్శించారు. ఘటన జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తే సహించమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్సీ ఓటు నమోదు ముమ్మరం




**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16** :త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలకు ఓటరుగా నమోదు కావడానికి ఉపాధ్యాయులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిఆర్టియు త్రిపురారం మండల అధ్యక్షుడు పులిపాటి సత్యనారాయణ, బంజార ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు. ఓటరు నమోదు ఫాం-19 ను బుధవారం చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో అందించి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలని ఆన్లైన్,ఆఫ్లైన్ చేసిన ఫారం ను వారు పనిచేస్తున్న మండల తహశీల్దార్ కార్యాలయంలో అందించాలని కోరారు. ఓటు నమోదు కోసం ఉపాధ్యాయులు కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో పని చేసి వుండాలని సూచించారు. నమోదు సమయంలో పని చేస్తున్న పాఠశాల/కళాశాల నుంచి సర్వీస్ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ నెంబర్, పాత ఓటర్ ఏపిక్ నంబర్ ,పాస్ ఫోటో అప్లోడ్ చేయాలని కోరారు. వచ్చే నెల 6వరకు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, జూనియర్, డిగ్రీ కళాశాల, యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఓటుకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదయ్య, నరసింహస్వామి, లక్ష్మి, శ్రీనివాస్, విజయలక్ష్మి,ఝాన్సి, నరేందర్, లలిత, నీలిమా, తిరుపతమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 16 :** భూదాన్ పోచంపల్లి బుధవారం పురపాలక కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవకుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంతకుముందు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశ నిర్వహించామని ఆయన తెలిపారు.పార్టీలో గ్రూప్ రాజకీయాలలో ప్రోత్సహిస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని రెండో వార్డుకు చెందిన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పార్టీ కోసం అహర్నిశలు పనిచేయడానికి సిద్ధం

- పార్టీలో గ్రూప్ రాజకీయాలు మానుకోవాలి
- జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 16** :పార్టీలో గ్రూప్ రాజకీయాలు మానుకున్ననాడే పార్టీకి మరింత మనుగడ ఉంటుందని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు.పురపాలక కేంద్రంలో బుధవారం పట్టణ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలను కాపాడుతూ పార్టీ కోసం పనిచేశానని ఆయన తెలిపారు. కానీ నేడు అధికారం వచ్చాక కేవలం అధికారం కోసం వచ్చిన వాళ్లే మండలంలోగ్రూప్ రాజకీయాలకు తెరలేపి కార్యకర్తలను విడగొడుతున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే తాను బ్లాక్ కాంగ్రెస్ పదవికి రాజీనామా చేశానని ఆయన అన్నారు. కానీ పార్టీ కోసం అహర్నిశలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఇలాంటి గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించకుండా పార్టీ ఐక్యత కోసం కృషిచేసి విధంగా ముందుండి రానున్న స్థానిక సంస్థలలో పార్టీని నడిపించి విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. పార్టీలో మరోసారి ఇలాంటి గ్రూపు రాజకీయాలు లేకుండా అధిష్టానం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తన రాజీనామా కోసం సంఘీభావంగా రాజీనామా చేసిన పార్టీ కార్యకర్తలు తిరిగి తమ రాజీనామాలు ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. మండలంలో జరుగుతున్న గ్రూప్ రాజకీయాలలో వెంటనే చర్యలు తీసుకుని పార్టీ ఐక్యత కోసం అధిష్టానం పనిచేయకపోతే తాను తీసుకునే నిర్ణయాలు తీవ్ర పరిమాణాల్లో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారతలవకుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, మహిళా పట్టణ అధ్యక్షురాలు మెరుగు శశికళ, పట్టణ నాయకులు కొయ్యడశ్రీనివాస్, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, గుండు ఉప్పలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, మండల యూత్ నాయకులు గునిగంటి వెంకటేశం ,కుక్క కుమార్ ,వంగూరి పాండు , భోగ విజయ్ ,మందుల సంఘం నాయకులు చిన్న బత్తిని బుడ్డ యాదగిరి, కార్మిక సంఘం డైరెక్టర్ గుర్రం హేమలత, మహిళా నాయకురాలు ఇబ్రహీంపట్నం అంజమ్మ, జింకల స్వరూప,పట్టణ నాయకులు వేముల ఆనంద్ , బిజిలికుమార్, కీర్తి సంజీవ ,సామల సుధాకర్ రెడ్డి, జింకల జై సూర్య ,ఎజాజ్, మహేష్, తదితరులు ఉన్నారు.

### ప్రపంచ మానవాళి మనుగడకు

# మార్క్సిజమే మార్గం: యాదగిరిరావు



**తిరుమలగిరి, నవభూమి, అక్టోబర్ 16, సూర్యాపేట జిల్లా :** ప్రపంచమానవాళి మనుగడకు మార్క్సిజం తప్పా మరో సిద్ధాంతం లేదని దోపిడీ రా జ్యం అంతమై కష్టజీవుల రాజ్యం రావాలని సమసమాజం కోసం ప్ర తి కమ్యునిస్టు కార్యకర్త పోరాడా లని సిపిఎం పార్టీ సూర్యాపేట జి ల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొలి శెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చా రు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మం డల పరిధిలోని తొండ గ్రామంలో బుధవారం జరిగిన సిపిఎం పార్టీ శాఖ మహాసభలో కొలిశెట్టి యాద గిరి రావు ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ నూటికితొంభైమంది కష్టజీవుల శ్రమను కొద్ది మంది కా ర్పోరేట్ గుత్తపెట్టుబడిదారులు దో చుకుంటున్నారని ప్రకృతి వనరుల ను జాతి సంపద ను ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు మోడీప్రభుత్వంకట్టబెట్టు తుందని యాదగిరిరావు విమర్శిం చారు.ప్రభుత్వాలు నిత్యావసర స రుకుల ధరలను అదుపుచేయడం లో ఘోరంగా వైఫల్యంచెందయని, ధరలను తగ్గించాలని ఆయన డి మాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలుచేయా లని,రైతు రుణమాఫీ రైతు భరోసా అమలుచేయాలనియాదగిరిరావు డిమాండ్ చేశారు.మహాసభప్రారం భానికి ముందు పురుగుజ్జ వెంకట య్య జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభకు పోరేల్ల సోమయ్య అద్యక్షత వహించారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య,మండలకమిటీ సభ్యులు కడారి లింగయ్య,గ్రామశాఖ స భ్యులు నాగులగాని వెంకన్న, చిత్తలూరి బిక్షం,తిపిరాల సోమయ్య, బండారి సోమయ్య,వేల్పుల ఉప్ప లయ్య,ఓడపల్లి సోమయ్య తదిత రులు పాల్గొన్నారు.అనంతరం పో తరాజు వెంకటయ్యను గ్రామ శాఖ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కొనసాగుతున్న కాలేజీల బంద్




**రామగిరి-నవభూమి :** ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్, పీజీ కాలేజీలు మంగళవారం కూడా తెరుచుకోలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డియాండ్ చేస్తూ ఎంజీయూ పరిధిలో 76 కళాశాలలు రెండో రోజూ బంద్ పాటించాయి. తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ) ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. భువనగిరిలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, వినాయక చౌరస్తాలో నిరసన తెలిపారు. రామన్నపేటలో శ్రీ హిందూ డిగ్రీ కళాశాల గేటుకు అధ్యాపకులు తాళం వేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బకాయిలు చెల్లిస్తామన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు తమ బాధలు పట్టించుకోవడం లేదని కాలేజీల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.ఎంజీయూ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఈడీ, ఎంఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ కళాశాలలు కూడా బంద్‌లో భాగస్వామ్యం కానున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం బీఈడీ కళాశాలల్లో ప్రాక్టికల్స్ జరుగుతుండగా, అవి పూర్తికాగానే బంద్‌కు వెళ్లనున్నట్లు యాజమన్యాలు వెల్లడిస్తున్నాయి.నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలల యాజమన్యాలు, అధ్యాపకులు బంద్‌లో భాగంగా బుధవారం ఉదయం భారీ ర్యాలీ తీయనున్నట్లు వెల్లడించాయి. హైదరాబాద్ రోడ్డులోని కాకతీయ కళాశాల నుంచి ఎన్ కళాశాల, రామగిరి మీదుగా గడియారం సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపాయి.

## బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చెయ్యాలి

### సిఎం కార్యాలయానికి పోస్టులో ఉత్తరాలు

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16 :** బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయ్యాలని కోరుతూ సిఎం కార్యాలయానికి ఉత్తరాలు పోస్టల్ బాక్స్ లో బుధవారం పంపిస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ పేద బీసీ విద్యార్థుల చదువులు ప్రభుత్వ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటూన్నారన్నారు. గత 3 సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో బీసీ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు నాలుగువేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తిస్థాయిలో చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేసి ప్రతి పేదవాడికి విద్య అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎర్రవెల్లి గంగాధర్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, శైలేందర్, రాములు, సైదానాయక్ పాల్గొన్నారు.

## రేవన పల్లి పూసల సంఘం అధ్యక్షుడిగా చేనీ భాస్కర్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 16 :**నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ గంగాధర్ ,జిల్లా అధ్యక్షుడు బత్తుల సింహాద్రి.భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్ర పరిధిలోని రేవణ పల్లిలో బుధవారం శ్రీరామ పూసల సహకార సంఘం సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పన్నీరు గంగాధర్, జిల్లా అధ్యక్షుడు బత్తుల సింహాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేనీ భాస్కర్, ఉపాధ్యక్షులుగా చిన్నంశెట్టి పద్మ, చేని ధనలక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా పన్నీరు రాజు, కోశాధికారిగా చేని అనిల్ కుమార్, గౌరవాధ్యక్షులుగా చిన్నంశెట్టి కృష్ణయ్య, గౌరవ సలహాదారులుగా చేని శ్రీరాములు, చేని గంగాధర్, చిన్నంశెట్టి వీరస్వామి లను ఎన్నుకున్నారు.

## డీఎస్సీ కౌన్సెలింగ్ గందరగోళం

**రామగిరి–నవభూమి :** డీఎస్సీ–2024లో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైన అభ్యర్థులు విద్యా శాఖ గందరగోళంతో తీవ్ర అవస్థలు పడ్డారు. నల్లగొండలోని డైట్ సమావేశ మందిరంలో మంగళవారం పాత పద్ధతిలో ప్రత్యక్ష కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఇస్తామని జిల్లా విద్యాశాఖ నుంచి సోమవారం అభ్యర్థులకు ఫోన్లు వెళ్లాయి. దాంతో మంగళవారం ఉదయం 10 గంటల వరకే అభ్యర్థులు డైట్‌కు చేరుకోగా, విద్యాశాఖ అధికారులు కౌన్సెలింగ్ వాయిదా పడిందని తాపీగా బదులిచ్చారు. దాంతో అభ్యర్థులు ఇంటికి వెనుదిరిగారు.

## స్వచ్ఛ మిర్యాలగూడ చేయడంలో పారిశుద్ధ్య కార్మికులు ముందుండాలి

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16 :**మిర్యాలగూడ మున్సిపాలిటీని స్వచ్ఛ మిర్యాలగూడ చేయడంలో పారిశుద్ధ్య సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తా ఎత్తే 96 వీల్ బారోలను అందజేసి ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు అందజేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. మిర్యాలగూడ మునిసిపాలిటీని నంబర్ ఒన్ గా తీర్చి దిద్దేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, కౌన్సిలర్లు అమృతం దుర్గా సత్యం, పోదిల చంద్రకళ, కుర్ర చైతన్య, సాధినేని స్రవంతి, సాదేఖా ఖాదర్, తలకోల సుజాత, ఎం.ఎ.సలీం, మల్గం రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జావాన్లు సాదిక్ అలి, నాగరాజు పాల్గొన్నారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలి

### ఐద్వా ప్రధాన కార్యదర్శి ప్రభావతి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 16 :**మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ, మండల కమిటీ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు జరపాలని కోరారు.మహిళా భరోసా 2,500 రూపాయలు అమలు చేయాలని, బస్సుల సంఖ్య పెంచాలని, డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ తరహా రేషన్ షాప్ ల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను తెలంగాణలో కూడా రేషన్ షాపుల ద్వారా అందించాలన్నారు. జిల్లా అధ్యక్షులు పోలేబొయిన వరలక్ష్మి మాట్లాడుతూ మహిళల పట్ల కేంద్రం ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం మిర్యాలగూడ పట్టణ ఒన్ పట్టణ అధ్యక్షులుగా కొంపెల్లి కౌసల్య, కార్యదర్శిగా మనుల అరుణ. టూ టౌన్ అధ్యక్షులుగా కంచర్ల ఉర్మిల కార్యదర్శిగా పాదూరు గోవర్ధన, మండల అధ్యక్షులుగా ధరావత్ మంగ, కార్యదర్శిగా చెన్నగొని సైదమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ నాయకురాలు గాదె పద్మ, మాధవి, పద్మ, అరుణ, నాగమణి. పూలమ్మ నాగమణి, కలమ్మ. మనెమ్మ. మున్ని, చాందిని, లక్ష్మి, నిర్మల, లక్ష్మీ దేవమ్మ. పల్లవి, హుస్సేనా, జానమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.




## నియోజకవర్గంలోని నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు బహుమతిగా ఇవ్వాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 16 :–** హైదరాబాద్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ నియోజకవర్గంలో నూతనంగా ప్రారంభించిన దున్నపోతు గండి ప్రాజెక్టు, బొత్తల పాలెం – వాడపల్లి ఎత్తిపోతలు,వీర్లపాలెం ఎత్తిపోతలు,తోపుచర్ల ఎత్తి పోతల, కేశవపురం – కొండ్రపోల్ ఎత్తిపోతల పథకం చిట్యాల, నడిగడ్డ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల గురించి అధికారులతో కలసి చర్చించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు బహుమతిగా అందించాలని మంత్రి గారిని అధికారులను కోరారు. సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## సీజ్ చేసిన మిల్లుల్లో మిషనరీ మాయం?

**సూర్యాపేట–నవభూమి :** కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) కోసం తీసుకున్న ధాన్యాన్ని తెగనమ్ముకున్న విషయంలో సీజ్ చేసిన ఓ మిల్లులో మిషనరీ మాయమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. దాదాపు రూ.40 కోట్ల విలువ చేసే సీఎంఆర్ ధాన్యాన్ని మాయం చేసిన సదరు మిల్లు యజమాని ఇతరుల పేరిట మరో మిల్లు నిర్మిస్తూ సీజ్ చేసిన మిల్లులోని మిషనరీని అక్రమంగా అక్కడకు తరలించినట్లు తెలుస్తున్నది. సీఎంఆర్‌ను కొందరు అక్రమార్కులకు వరంలా మార్చుకుంటున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం మిల్లులకు అప్పగిస్తే వాటిని మిల్లింగ్ చేయడం మానేసి వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని అడ్డదారుల్లో విక్రయించి సొమ్ము చేసుకున్నారు. దాదాపు 400 కోట్ల రూపాయలు ఖాజేసిన సూర్యాపేట జిల్లాలోని ఐదు మిల్లులను అధికారులు సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. మొదట మూడు మిల్లులను సీజ్ చేసి యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపగా, వారు బెయిల్‌పై బయటకు వచ్చి దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. సీఎంఆర్ కోసం ఒత్తిడి పెరుగడంతో మరో రెండు మిల్లుల యజమానులు కూడా పైరవీ చేసి మరీ అధికారులతో కేసులు నమోదు చేయించుకున్నారనే ప్రచారం ఉంది.

